విద్యుత్ మీటర్ల కోసం దరఖాస్తు చేసుకోవాలి

దామెర, సెప్టెంబర్ 5 : మండలంలో గృహజ్యోతి పథకం కింద విద్యుత్ మీటర్లు అందిస్తామని విద్యుత్ శాఖ ఏఈ గుర్రం రమేశ్ గురువారం తెలిపారు. ఈ నెల 17వ తేదీ నుంచి లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు తీసుకుంటామన్నారు. అర్హులకు రూ.938కే విద్యుత్ మీటర్ అందిస్తామన్నారు.

స్కాట్స్ విద్యార్థి చికిత్సకు ఆర్థికసాయం

కాజీపేట, సెప్టెంబర్ 5 : హైదరాబాద్ లోని ప్రైవేట్ దవాఖానలో ప్రాణాపాయస్థితిలో చికిత్స పొందుతున్న స్కాట్స్ విద్యార్థి కొలిపాక మనోభిరామ్(10) తల్లిదండ్రులకు గురువారం దక్షిణ మధ్య రైల్వే భారత్ స్కాట్స్ అండ్ గైడ్స్ ప్రతినిధులు పొన్నాల సురేశ్‌బాబు, డానియల్ సికింద్రాబాద్ డివిజన్‌లో సేకరించిన రూ.1,21,800, నవ ద్వీప చారిటబుల్ ఫౌండేషన్ తరపున మరో రూ.20వేల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో సీఎస్ రావు, మంజుల వాణి, ప్రేమ్, శివ పాల్గొన్నారు.

పీహెచ్‌సీని తనిఖీ చేస్తున్న లలితాదేవి

ప్రజలకు వైద్యులు అందుబాటులో ఉండాలి

డీఎంహెచ్‌వో లలితాదేవి

ఆత్మకూరు, సెప్టెంబర్ 5 : ప్రజలకు అందుబాటులో ఉండి వైద్యసేవలు అందించాలని డీఎంహెచ్‌వో లలితాదేవి అన్నారు. గురువారం ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. పలు రికార్డులు, అన్ని విభాగాలను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. గ్రామాల్లో సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు వైద్యశిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి స్పందన, సీహెచ్‌వో జునేబీ పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో జడ్పీ సీఈవో సందర్శన

ఐనవోలు, సెప్టెంబర్ 5 : కొండపర్తి, వనమాలకనపర్తి గ్రామాలను జడ్పీ సీఈవో విద్యాలత గురువారం సందర్శించారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును పరిశీలించారు. ఆమె వెంట ఏఎంవో రాధ, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఏపీవో కుమారస్వామి, కార్యదర్శి లక్ష్మణ్, పీఆర్ ఏఈ రమేశ్‌బాబు పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో ఎరువులు

పరకాల, సెప్టెంబర్ 5 : రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలోని పీఏసీఎస్ గోదామ్‌లను పరిశీలించారు. స్టాకు రికార్డును తనిఖీ చేశారు. ఎమ్మార్పీ ధరలకు ఎరువులను విక్రయించాలని, అధిక ధరలకు అమ్మితే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం 16 K to 18K, ఏజెంట్ కమిషన్ 6K Ph: 9640258899/9640468899.
NT-331758
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

హసన్‌పర్తి : ప్రిన్సిపాల్ రాజశ్రీరెడ్డిని సన్మానిస్తున్న అధ్యాపకులు

దామెర : డీస్నీల్యాండ్ స్కూల్‌లో రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

హనుమకొండ చౌరస్తా : నిట్‌లో నివాళులర్పిస్తున్న డైరెక్టర్ బిద్యాధర్ సుబుధి, ప్రొఫెసర్లు

వరంగల్ : స్పందన మానసిక దివ్యాంగుల ఆశ్రమంలో ఉపాధ్యాయ దినోత్సవం

విద్యార్థుల భవితకు పునాది ఉపాధ్యాయులే..

- ఎంపీ కడియం కావ్య
- జిల్లాలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం
- ఉత్తమ ఉపాధ్యాయులకు కలెక్టరేట్‌లో సన్మానం
- అలరించిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

హనుమకొండ : జిల్లాలోని ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంపీ కావ్య, ఎమ్మెల్యేలు నాయిని, కేఆర్ నాగరాజు, రేవూరి, కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ చౌరస్తా : కేయూ కామర్స్ విభాగంలో గురువులను సత్కరిస్తున్న అధ్యాపకులు

నమస్తే నెట్‌వర్క్, సెప్టెంబర్ 5 : విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు పునాదులు వేసేది ఉపాధ్యాయులేనని ఎంపీ కడియం కావ్య కొనియాడారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా గురువారం కలెక్టరేట్‌లో గురుపూజోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా వరంగల్ ఎంపీతో పాటు ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్‌రెడ్డి, నాయిని రాజేందర్‌రెడ్డి, కేఆర్ నాగరాజు, కలెక్టర్ ప్రావీణ్య, డీఈవో వాసంతి, కార్పొరేటర్ ఏనుగుల మానసరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధ్యాయులు బోధించాలని, సాంకేతికతను అందిపుచ్చుకుని విద్యారంగంలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపాలన్నారు. ఎమ్మెల్యేలు మాట్లాడుతూ.. ఎలాంటి పైరవీలు లేకుండా ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టామన్నారు. సమాజంలో ఉపాధ్యాయులకు మంచి గౌరవం ఉందన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్స్ పూర్తిచేశామన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలలు పథకం ద్వారా రూ.16 కోట్లతో అభివృద్ధి పనులు చేసినట్లు చెప్పారు. అనంతరం 31 మంది ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించారు. అంతకుముందు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. అతి పవిత్రమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని కేయూ రిజిస్ట్రార్ మల్లారెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ ఎడ్యుకేషన్ కళాశాల ప్రాంగణంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి పూలమాల నివాళులర్పించారు. దూరవిద్య కేంద్ర సంచాలకుడు రామచంద్రం, డీన్ రామనాథ కిషన్, కాలేజీ ప్రిన్సిపాల్ రణధీర్‌రెడ్డి, ఏటీబీటీ ప్రసాద్ పాల్గొన్నారు. కేయూ కామర్స్ కాలేజీ ప్రిన్సిపాల్ అమరావేణి అధ్యక్షతన సెమినార్ హాలో టీచర్స్ డే నిర్వహించారు. విశ్రాంత వీసీ వెంకటరత్నం, విశ్రాంత ప్రొఫెసర్ శంకరయ్య, కృష్ణమూర్తి, నరసింహమూర్తి, గంగాధర్, సుదర్శన్‌ను సన్మానించారు. కేయూ హిస్టరీ అండ్ టూరిజం విభాగంలో హెచ్‌వోడీ చిలువేరు రాజ్‌కుమార్ అధ్యక్షతన టీచర్స్ డే నిర్వహించారు. అధ్యాపకులు బ్రహ్మయ్య, కుమారస్వామి, నరేందర్, శ్రీధర్, నాగేశ్వరరావు, సుమంత్ పాల్గొన్నారు. సర్క్యూట్ గెస్ట్ హౌస్ రోడ్డులోని స్పందన మానసిక దివ్యాంగుల ఆశ్రమంలో అనురాగ్ సొసైటీ అధ్యక్షురాలు అనితా రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో గ్రేటర్ హార్టికల్చర్ అధికారి రమేశ్, డీఆర్‌వో గణేశ్ హాజరయ్యారు. ఆశ్రమం ఉపాధ్యాయులను సన్మానించి, పిల్లలకు నోట్ బుక్కులు, పెన్నులు, పెన్సిళ్లను అందజేశారు. స్వీట్లు పంపిణీ చేశారు. సుచరిత, రాజేందర్‌రెడ్డి, వసుధ, హరిత, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు. పరకాల మండంలోని నాగారం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవంలో ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు పాల్గొన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సంపత్ కుమార్ రాధాకృష్ణన్ చిత్రపటానికి పూల మాల వేశారు. హసన్‌పర్తి మండలం అనంతసాగర్ శివారులోని సుమతీరెడ్డి మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ రాజశ్రీరెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరి జీవితంలో గురువు అజ్ఞాన చీకట్లను తొలగించి జ్ఞాన కాంతులను వెలిగిస్తారని చెప్పారు. అనంతరం అధ్యాపకులను సన్మానించారు. విభాగాధిపతులు సుదర్శన్, శ్రీవాణి, రవికిరణ్, ఏవో వేణుగోపాలస్వామి పాల్గొన్నారు. మడికొండ పరిధి కడిపికొండ ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో హెచ్ఎం మంజుల, ఉపాధ్యాయుడు లింగారావు, ఏఎస్‌సీ మాజీ చైర్‌పర్సన్ గబ్బెట రాధిక పాల్గొన్నారు. ఐనవోలు జడ్పీ పాఠశాల, ఒంటిమామిడిపల్లి జడ్పీ పాఠశాలలో గురువులను సన్మానించారు. దామెర మండలం ఓగులాపురం సమీపంలోని డీస్నీల్యాండ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో జరిగిన కార్యక్రమానికి స్కూల్ ముఖ్య సలహాదారులు దయ్యాల మల్లయ్య, దయ్యాల సదయ్య, బాలుగు లక్ష్మీనివాసం, కరస్పాండెంట్ దయ్యాల శోభారాణి, డైరెక్టర్లు రాకేశ్‌భాను, దినేశ్‌చందర్ హాజరయ్యారు. ధర్మసాగర్ కేజీబీవీలో విద్యార్థులు సీఆర్టీలను సన్మానించారు. నిట్‌లోని అంబేద్కర్ లెర్నింగ్ సెంటర్‌లో డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి 25 ఏళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న 12మంది అధ్యాపకులను సత్కరించారు. ప్రొఫెసర్లు టీపీ తేజస్వీ, హరినాథ్, మనోహర్, ముకుల్ ప్రధాన్‌కు పరిశోధన ప్రతిభా అవార్డులను అందజేశారు.

పరకాల : రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎంపీడీవో ఆంజనేయులు

ధర్మసాగర్ : కేజీబీవీలో రాధాకృష్ణన్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న సీఆర్‌టీలు

ఐనవోలు : ఐనవోలు జడ్పీ పాఠశాలలో గురువులను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు, నాయకులు

మడికొండ : కడిపికొండ స్కూల్‌లో ఉపాధ్యాయులను సత్కరిస్తున్న విద్యార్థులు

ధర్మసాగర్ వైన్స్‌లో చోరీ

ధర్మసాగర్, సెప్టెంబర్ 5 : మండల కేంద్రంలోని శివ బాలాజీ వైన్స్‌లో బుధవారం రాత్రి చోరీ జరిగింది. గుర్తు తెలియని వ్యక్తులు షాపు కిటికీలు పగులగొట్టి రూ.80వేల నగదు. రూ.2వేల విలువైన మందు బాటిళ్లను ఎత్తుకెళ్లారు. బుధవారం రాత్రి షాపునకు తాళం వేసి వెళ్లారు. గురువారం ఉదయం షాపు తీసేందుకు రాగా కిటికీలు పగులకొట్టి ఉండడం చూసి, షాపు యాజమని శ్యాంసుందర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

వంగపహాడ్‌లో ఓ ఇంట్లో...

హసన్‌పర్తి : తాళం పగులగొట్టి నగదు చోరీ చేసిన ఘటన వంగపహాడ్‌లో జరిగింది. సీఐ చేరాలు కథనం ప్రకారం.. మండలంలోని వంగపహాడ్‌కు చెందిన సముద్రాల సాంబయ్య తల్లి కొద్దిరోజుల క్రితం మృతి చెందింది. బుధవారం సాయంత్రం ఇంటికి తాళం వేసి కాజీపేటలోని తన బామ్మర్ది ఇంటికి వెళ్లాడు. తిరిగి గురువారం ఇంటికి వచ్చే సరికి తాళం పగులగొట్టి బీరువాలోని రూ.15వేలను దొంగలు ఎత్తుకెళ్లారు. సాంబయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

వ్యక్తిపై కేసు నమోదు

హసన్‌పర్తి, సెప్టెంబర్ 5 : ముగ్గురిపై దాడి చేసిన ఓ వ్యక్తిపై కేసు నమోదైంది. సీఐ చేరాలు కథనం ప్రకారం.. మండలంలోని అర్వపల్లికి చెందిన పల్లవికి సూదన్‌పల్లికి చెందిన రాగుల చైతన్యతో 2011లో వివాహం జరిగింది. వీరికి కూతురు ఉంది. కాగా, చైతన్య అదనపు కట్నం తీసుకురమ్మని పల్లవిని నానా ఇబ్బందులు పెట్టేవాడు. పెద్దమనుషుల సమక్షంలో పంచాయితీలు జరిగినా చైతన్యలో మార్పు రాలేదు. ఆరు నెలల క్రితం అదనపు కట్నం తీసుకురాకపోతతే చంపుతానని బెదిరించాడు. దీంతో పల్లవి తల్లిదండ్రులకు చెప్పడంతో వారు వచ్చి తీసుకెళ్లారు. ఈ నెల 3న చైతన్య అర్వపల్లికి వచ్చి అత్త, మామ, భార్యను ఇష్టం వచ్చినట్టు కొట్టి చంపుతానని బెదిరించి వెళ్లాడు. పల్లవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

కోతుల దాడిలో మహిళకు గాయాలు

కమలాపూర్, సెప్టెంబర్ 5 : మండల కేంద్రానికి చెందిన జక్కు లావణ్య కోతుల దాడిలో గురువారం గాయపడింది. ఉదయాన్నే ఇంటి ముందు పని చేసుకుంటుండగా కోతుల గుంపు వచ్చి లావణ్యపై దాడి చేయడంతో చేతికి గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. చికిత్స కోసం దవాఖానకు తరలించారు.

దవాఖాన ఎదుట ధర్నా చేస్తున్న బంధువులు, డీవైఎఫ్ఐ నాయకులు

'అజర దవాఖానపై చర్యలు తీసుకోవాలి'

వరంగల్, సెప్టెంబర్ 5 : వైద్యుల నిర్లక్ష్యంతోనే మహిళ మృతి చెందిందని ములుగు రోడ్డులోని అజర దవాఖాన ఎదుట గురువారం డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో బంధువులు, కుటుంబ సభ్యులు బైఠాయించి నినాదాలు చేశారు. అజర ఆస్పత్రిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి తిరుపతి మాట్లాడుతూ.. ప్రగతి సింగారం గ్రామానికి చెందిన చిలకల రమ సోమవారం అనారోగ్యంతో హాస్పిటల్‌లో అడ్మిట్ అయింది. గురువారం ఆమె తీవ్ర ఇబ్బంది పడుతున్న సమయంలో ఆస్పత్రిలో వైద్యులు లేకపోవడంతో సమయానికి వైద్యం అందకపోవడం వల్లే రమ మృతి చెందిందని ఆరోపించారు. ఈ దవాఖానలో ఇలాంటి ఘటనలు అనేకం జరిగినా ప్రభుత్వం, జిల్లా వైద్యాధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. మహిళ మృతిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు చిరంజీవి, రాజేందర్, కుమార్, రాజేశ్, మహేశ్, ప్రశాంత్, ప్రవీణ్ పాల్గొన్నారు.

మండపాలకు ఆన్‌లైన్‌లో అనుమతులు పొందాలి

శాయంపేట, సెప్టెంబర్ 5 : వినాయక మండపాలకు ఆన్‌లైన్‌లో అనుమతులు పొందాలని ఎస్సై ప్రమోద్‌కుమార్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో వినాయక విగ్రహాలను ప్రతిష్ఠిస్తున్న నిర్వాహకులు, ఆర్గనైజర్లు పోలీస్‌స్టేషన్‌కు రాకుండానే పోలీస్ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో అనుమతి తీసుకుని అప్‌లోడ్ చేయాలన్నారు. దీని కాపీ తీసుకుని పోలీసులు మండలం వద్దకు వచ్చినప్పుడు చూపించాలని సూచించారు.

ప్రశాంతంగా ఉత్సవాలు నిర్వహించుకోవాలి

ధర్మసాగర్ : మండలంలో శాంతియుత వాతావారణంలో గణేశ్ ఉత్సవాలు నిర్వహించుకోవాలని సీఐ ప్రవీణ్ కుమార్ నిర్వాహకులకు తెలిపారు. ఈ మేరకు గురువారం పోలీస్‌స్టేషన్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

హాథీరాం బావాజీ బంజారానే..

- మరాన్ని కూల్చడం సరికాదు
- మాజీ ఎంపీ సీతారాం నాయక్

కాజీపేట, సెప్టెంబర్ 5 : తిరుమల తిరుపతి దేవస్థానం పరిధిలోని హాథీరాం బావాజీ (బదావత్ ఆశారాం బల్జోత్ జంబారాది) బంజారా కులానికి చెందిన వాడేనని, దేశంలోని 12 కోట్ల లంబాడాల ఆరాధ్య దైవమని, మఠం పరిరక్షణకు తెలుగు రాష్ట్రాల పాలకులు చర్యలు చేపట్టాలని మాజీ ఎంపీ ఆజ్మీరా సీతారాం నాయక్ కోరారు. కాజీపేట పట్టణంలోని ఆయన నివాసంలో గురువారం మాట్లాడుతూ.. ఏడుకొండల వేంకటేశ్వర స్వామి దర్శనానికి వచ్చే ప్రతి ఒక్కరికి స్వామితో హాథీరాం బావాజీ పాచికలు ఆడుతున్న దృశ్యాలు కనిపిస్తాయన్నారు. స్వామికి బాలాజీగా నామకరణం చేసిన పరమ భక్తుడి ఉనికికే ప్రమాదం వాటిల్లే పరిస్థితి ఏర్పడడం అత్యంత బాధాకరమని అన్నారు. ప్రతి లంబాడా బిడ్డ ఆయనను దర్శనం చేసుకున్న తర్వాతే వేంకటేశ్వరస్వామిని దర్శనం చేసుకుంటారన్నారు. గతంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల ఆధారంగా ఆ ప్రాంతంలో మఠం నిర్మిస్తున్నామని, ఇప్పుడు కావాలనే కొందరు కూల్చేందుకు తీసుకున్న నిర్ణయం సరికాదన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ వీరన్న, బంజారా సంఘం నాయకులు గుగులోత్ రాజునాయక్, భూక్యా సాంబయ్య నాయక్, వీరన్న నాయక్, వెంకట్ నాయక్, నర్సింహ నాయక్, రాజునాయక్, దేవేందర్ నాయక్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ సీతారాం నాయక్

మా గ్రామ స్పెషలాఫీసర్ ఎక్కడ?

జీపీ కార్యదర్శిని నిలదీసిన రాజుపల్లి వాసులు

శాయంపేట, సెప్టెంబర్ 5 : మండలంలోని రాజుపల్లిలో గ్రామస్తులు గురువారం ఆందోళన చేపట్టారు. గ్రామ స్పెషలాఫీసర్ ఎవరు? ఇప్పటికి ఒక్కరోజూ గ్రామానికి రాలేదు.. అసలు ఉన్నాడా? లేదా? తమను ఎవరు పట్టించుకోవడం లేదంటూ పంచాయతీ కార్యదర్శి శ్యాసుందర్‌రెడ్డిని నిలదీశారు. సర్పంచ్‌ల స్థానంలో ప్రత్యేకాధికారులను నియమించినా, ఇప్పటివరకు కనీసం తమ గ్రామానికి ప్రత్యేక అధికారి ఎవరో తెలియదని, తమ గ్రామాన్ని పట్టించుకునే నాథుడే లేడని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామంలో వీధి దీపాలు సరిగా వెలగడం లేదని, నీటి సరఫరా, పారిశుధ్య పనులను కార్యదర్శి, సిబ్బంది పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన చెందారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చొరవ తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో మండల కో ఆప్షన్ మాజీ సభ్యుడు షేక్ గౌస్, గ్రామస్తులు మల్సాని మాధవరావు, నరసింహారావు, లక్ష్మణరావు, గజ్జల బుచ్చయ్య, కోసరి మహేందర్, పొన్నం రవి, వార్డు మాజీ సభ్యులు గడ్డం రాజు, తిరుపతిరావు, నర్సింగరావు పాల్గొన్నారు.

జీపీ ఎదుట నిరసన చేపడుతున్న రాజుపల్లి గ్రామస్తులు

ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

డీఎంహెచ్‌వో కార్యాలయం ఎదుట ధర్నా

వరంగల్, సెప్టెంబర్ 5 : ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం డీఎంహెచ్‌వో కార్యాలయం ఎదుట సుమారు గంట పాటు ధర్నా చేశారు. సమస్యలను పరిష్కరించాలని నినాదాలు చేశారు. అనంతరం సీఐటీయూ జిల్లా కార్యదర్శి, ఆశవర్కర్ల అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు రాగుల రమేశ్ నేతృత్వంలో డీఎంహెచ్‌వో లలితాదేవీకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2023-24 సంవత్సరానికి సంబంధించిన లెప్రసీ, పల్స్‌పోలియో, ఎన్‌డీడీ సర్వే డబ్బులు ఇప్పటికీ చెల్లించలేదన్నారు. రాష్ట్ర అధికారులు పంపించినా జిల్లా అధికారులు ఆశ వర్కర్లకు ఇవ్వడం లేదని విమర్శించారు. ఆశ వర్కర్లను క్రమబద్ధీకరించాలని, కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్రం ఎన్‌హెచ్‌ఆర్‌ఎంకు నిధులను తగ్గిస్తూ పేదలకు వైద్య సేవలను దూరం చేస్తున్నదని విమర్శించారు. యూనియన్ అధ్యక్షురాలు పద్మ, రాజేశ్వరి, రజిత, కవిత, శ్రీవాణి, సూర్యకళ, కల్పన, రమాదేవి, సంధ్య, నవమణి, సుమలత, సునీత పాల్గొన్నారు.

కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఆశ వర్కర్లు

కోళ్లఫారాలను మూసివేయాల్సిందే..

- లేకపోతే చచ్చేందుకూ వెనుకాడం
- మూడు గ్రామాల ప్రజల ఆందోళన
- కోళ్ల ఫామ్ యజమానిపై చర్యలు తీసుకోవాలంటూ జిల్లా అధికారులకు వేడుకోలు

ఆత్మకూరు, సెప్టెంబర్ 5 : కోళ్ల ఫామ్స్ మూసివేయకపోతే చచ్చేందుకు వెనుకాడమని జిల్లా పంచాయితీ అధికారి రమాకాంత్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి వెంకటనారాయణ, పరకాల ఆర్డీవో నారాయణ ఎదుట గురువారం మూడు గ్రామాల ప్రజలు ఆందోళన చేశారు. గురువారం నీరుకుళ్ల గ్రామ శివారులోని కోళ్ల ఫామ్స్‌ను పరిశీలించేందుకు జిల్లా అధికారులు వచ్చారు. వీరికి మూడు గ్రామాల ప్రజలు తమ గోడు వెళ్లబుచ్చుకున్నారు. చెన్న కేశవస్వామి ఆలయం వద్ద నడుస్తున్న కోళ్ల ఫామ్స్ నుంచి దుర్వాసన వస్తోందని, చుట్టుపక్కల రైతులు పంట చేలల్లో ఉండలేకపోతున్నామన్నారు. కోళ్ల ఫామ్స్ వ్యర్థాలను ఒర్రెలోకి వదులుతున్నారని, ఈగలు, దోమలు వ్యాప్తి చెంది రోగాలపాలవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై కోళ్లఫామ్స్ యజమానికి తెలిపితే.. 'నన్ను మీరేమీ చేయలేరని.. నాకు రాజకీయ అండ ఉంది అని.. పోలీసులు నా వాళ్లే అంటూ దబాయిస్తాడు' అని అధికారులకు చెప్పారు. కార్యక్రమంలో డీఎల్పీవో షరీఫొద్దీన్, తహసీల్దార్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, పశువైద్యాధికారి ధర్మానాయక్ పాల్గొన్నారు.

కోళ్ల ఫారాలను మూసి వేయాలంటూ జిల్లా అధికారుల కాళ్లు మొక్కుతున్న యువకుడు అర్షం సుధాకర్

'మట్టి విగ్రహాలను పూజించాలి'

హనుమకొండ చౌరస్తా, సెప్టెంబర్ 5 : పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతి విగ్రహాలు పూజించాలని ఎంపీ కడియం కావ్య అన్నారు. గురువారం హనుమకొండ కనకదుర్గకాలనీలోని స్వగృహంలో ప్రపంచ పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మట్టి గణపతి పంపిణీ, పోస్టర్లు ఆమె ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రపంచ పర్యావరణ సంస్థ ఉమ్మడి వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కొల్ల శరత్‌చంద్రారెడ్డి, జాతీయ కార్యదర్శి సీహెచ్ సాగర్, జనగామ జిల్లా అధ్యక్షుడు నీలం యువరాజు, అరవింద్, రవి, ఉదయ్ పాల్గొన్నారు.

అపర్ణకు అవార్డు

అవార్డును అందుకుంటున్న అపర్ణ

నయీంనగర్, సెప్టెంబర్ 5 : విద్యాధరి హైస్కూల్ ప్రిన్సిపాల్ వై అపర్ణ బెస్ట్ టీచర్ అవార్డు అందుకున్నారు. టీచర్స్ డే సందర్భంగా గురువారం కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, కేఆర్ నాగరాజు, కలెక్టర్ ప్రావీణ్య, డీఈవో వాసంతి చేతుల మీదుగా ఆమె అవార్డుతో పాటు ప్రశంసాపత్రం అందుకున్నారు.

లార్డ్ వృద్ధాశ్రమంలో అన్నదానం

అన్నదానం చేస్తున్న కుటుంబసభ్యులు

నయీంనగర్, సెప్టెంబర్ 5 : గిరిరాజు జగన్మోహన్ రావు మూడో వర్ధంతి సందర్భంగా భీమారంలోని లార్డ్ వృద్ధాశ్రమంలో కుటుంబ సభ్యులు అన్నదానంతో పాటు టవల్స్, ట్రిమ్మర్లను అందజేశారు. అనంతరం డబ్బాల ప్రాంతానికి చెందిన ఓ పేద కుటుంబానికి రైస్ బ్యాగ్ అందజేశారు. కార్యక్రమంలో లార్డ్ సంస్థ నిర్వాహకులు నరేశ్, ఏకశిల కరోకే క్లబ్ సభ్యులు స్వప్న, శిరీష, రహమాన్, సుధాకర్, రామాచారి, పురుషోత్తం, రఘు, స్వామి, శ్రీనివాస్, రాజ్ కుమార్, రేవతి పాల్గొన్నారు.

మావోయిస్టు ఏసోబు అంత్యక్రియలు పూర్తి

నివాళులర్పించిన ప్రజా ప్రతినిధులు

భౌతికకాయాన్ని చూసేందుకు తరలివచ్చిన ప్రజలు

నివాళులర్పిస్తున్న మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్

మడికొండ, సెప్టెంబర్ 5 : ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన మావోయిస్టు అగ్రనేత మాచర్ల ఏసోబు అంత్యక్రియలు ఆయన స్వగ్రామం టేకులగూడెం గ్రామంలో గురువారం జరిగాయి. మంగళవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఏసోబు మృతి చెందినట్లు దంతేవాడు ఎస్పీ ప్రకటించిన వెంటనే కుటుంబ సభ్యులు ప్రత్యేక వాహనంలో తరలివెళ్లి మృతదేహాన్ని తసుకుని బుధవారం ఉదయం గ్రామానికి చేరుకున్నారు. మాజీ మావోయిస్టులతో పాటు ప్రజలు ఆయన భౌతికకాయాన్ని చూసేందుకు వేలాదిగా తరలివచ్చి అంతిమయాత్రలో పాల్గొన్నారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్, మాజీ ఎమ్మెల్యేలు అరూరి రమేశ్, తాటికొండ రా